ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 02.03.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్-కెనడా దేశాల మధ్య వివిధ రంగాల్లో సాధించిన పురోగతిపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ సమీక్షిస్తున్నారు.

2. పశ్చిమాసియాలో ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా ప్రయాణికులకు ఎయిర్ ఇండియా పలు సూచనలను జారీ చేసింది.

3. ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికా దేశాల మధ్య ఎర్పడిన యుద్ధ వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో అన్ని రాష్ట్రాలు అప్రమత్తంగా వ్యవహరించాలని, నిఘాను పటిష్టం చేయాలని శాంతి భద్రతలను నిరంతరం పర్యవేక్షించాలని కేంద్ర హోంశాఖ రాష్ట్రాలకు సూచించింది.

**4.** మహిళల హాకీ ఎఫ్ఐహెచ్ 2026 ప్రపంచ కప్ క్వార్టర్స్ మ్యాచ్ లు ఈ నెల 8 నుంచి 14 వరకు హైదరాబాద్ లో జరగనున్నాయి.

-----------------------------------

## MODI - CARNEY TALKS

ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ మధ్య న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్ లో ప్రతినిధి స్థాయి చర్చలు జరుగుతున్నాయి. భారత్-కెనడా వ్యూహాత్మక భాగస్వామ్యంలో భాగంగా వివిధ రంగాల్లో ఇప్పటివరకు సాధించిన పురోగతిని ఇరువురు నేతలు సమీక్షిస్తున్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధనం, కీలక ఖనిజాలు, వ్యవసాయం, విద్య, పరిశోధన, ఆవిష్కరణలతో పాటు ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలపై ఈ చర్చల్లో

ప్రధానంగా చర్చిస్తున్నారు.  గత నెల 27వ తేదీ నుంచి భారత్ లో కెనడా ప్రధానమంత్రి నాలుగు రోజుల పర్యటన జరుపుతున్నారు. తొలుత ఈ రోజు ఉదయం భారత విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్, కెనడా దేశ ప్రధానమంత్రి మార్క్ కార్నీతో సంభాషించారు. ఇరు దేశాల భాగస్వామ్యం పట్ల మార్క్ కార్నీ చూపుతున్న నిబద్ధతను జైశంకర్ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రశంసించారు. అలాగే ఈ సమావేశం అనంతరం భారత్, కెనడా దేశాల సీఈఓ ల ఫోరం సదస్సులో ఇరు దేశాధినేతలు పాల్గొంటారు.

**NSD**

-----------------------

**PM - CCS MEETING**

ప్రధానమంత్రి నరేంద్ర మోది అధ్యక్షతన భద్రతా వ్యవహారాల కేంద్ర మంత్రివర్గం నిన్న సమావేశమై పశ్చిమాసియా ప్రాంతంలో జరుగుతున్న పరిస్థితుల గురించి సమీక్షించింది. గత నెల 28వ తేదీన ఇరాన్ పై జరిగిన దాడుల అనంతరం ఏర్పడిన పరిస్థితులు, అలాగే ఇతర గల్ఫ్ దేశాల పైన జరిగిన దాడుల గురించి చర్చలు జరిగాయి. ఆ ప్రాంతాలలో నివసిస్తున్న భారత పౌరుల భద్రతకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యల గురించి విస్తృతమైన చర్చలు జరిపారు. అలాగే ఈ పరిస్థితుల వలన ఇబ్బందులకు గురవుతున్న భారత ప్రయాణికులు, ఇప్పటికే నిర్ణయించబడిన పరీక్షలు రాసేందుకు బయలుదేరిన విద్యార్థుల ఇక్కట్ల గురించి కూడా ఈ భద్రతా సంఘం చర్చించింది. అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేస్తూ ఈ ఇబ్బందికర పరిస్థితులలో వీలైనంత మేరకు భారత జాతీయలకు ఉపశమనం కలిగేలా చర్యలు తీసుకోవాలని భద్రతా వ్యవహారాల కేంద్ర మంత్రివర్గం సూచనలు జారీ చేసింది.

**NSD**

-----------------------

**PREZ - LAKHPATI BITIYA YOJANA**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు న్యూఢిల్లీ లోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో 'ఢిల్లీ లఖ్‌పతి బిటియా యోజన'ను ప్రారంభిస్తారు. ఈ పథకం కింద ఆడపిల్లల పేరు మీద

దశలవారీగా పలు మొత్తాలను డిపాజిట్ చేస్తారని ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా తెలిపారు. వడ్డీతో కలిపి బాలికకు 21 ఏళ్లు వచ్చేసరికి ఈ మొత్తం లక్ష రూపాయలకు పైగా మెచ్యూరిటీ విలువను పొందుతుందని ఆమె వివరించారు. శిశువు ఢిల్లీలో జన్మించి ఉండాలని, ఆ కుటుంబం మూడేళ్ల పాటు ఢిల్లీలో నివాసం ఉండాలని, వార్షిక ఆదాయం ఒక లక్షా 20 వేలు మించరాదని రేఖా గుప్తా పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న 'లాడ్లీ' పథకాన్ని సవరించి, 'ఢిల్లీ లఖ్‌పతి బిటియా యోజన'గా మార్చినట్లు వెల్లడించారు.

**NSD**

**----------------------**

**PM MADHURAI**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిన్న తమిళనాడులోని మదురైలో 4 వేల 400 కోట్ల రూపాయలకు పైగా విలువైన పలు ప్రాజెక్టులకు, ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అలాగే కుంభకోణం, యెర్కాడ్, వెల్లూరులలో మూడు కొత్త ఆకాశవాణి ఎఫ్ఎం రిలే ట్రాన్స్ మిటర్లను ప్రధానమంత్రి ప్రారంభించారు. ఇవి రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ప్రాంతీయ కవరేజీని విస్తరించడంతో పాటు నిరంతర ఎఫ్ఎం ప్రసారాలను అందుబాటులోకి తెస్తాయని తెలిపారు.

**PM - AKASHWANI**

**NSD**

**----------------------**

**AFGHAN - PAK ATTACK**

పాకిస్థాన్‌లోని సైనిక స్థావరాలపై తమ వైమానిక దళం ఖచ్చితమైన దాడులు నిర్వహించినట్లు ఆఫ్ఘనిస్థాన్ రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. రావల్పిండిలోని నూర్ ఖాన్ ఎయిర్‌బేస్, క్వెట్టాలోని 12వ డివిజన్ హెడ్ క్వార్టర్స్, కైబర్ పంతుఖ్వా లోని క్వాజాయ్ క్యాంప్ సహా పలు కీలక ప్రాంతాలపై ఈ దాడులు జరిగినట్లు సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. ఇటీవల పాకిస్తాన్ కాబూల్, బగ్రాం ప్రాంతాలపై జరిపిన దాడులకు ప్రతీకారంగా తాము ఈ దాడులు చేపట్టినట్లు, అలాగే పాకిస్తాన్ లోని ఇతర కమాండ్ సెంటర్లపై కూడా దాడులు చేసినట్లు

అఫ్ఘనిస్తాన్ పేర్కొంది. పాకిస్తాన్ తమ గగనతంలోకి ఎలాంటి చొరబాట్లు చేసినట్లైతే తాము ధీటుగా సమాధానమిస్తామని ఆఫ్ఘనిస్తాన్ పేర్కొంది.

**NSD**

-----------------------

**UAE EMBASSY CLOSURE**

ఇరాన్ లోని తమ ఎంబసీని తక్షణమే మూసివేసి దేశ రాయబారిని, సిబ్బందిని వెనుకకు పిలుస్తున్నట్లు UAE తెలిపింది. యూఏఈ పై ఇరాన్ దేశం క్షిపణులతో దాడి చేసిన నేపథ్యంలో తాము ఈ చర్య తీసుకుంటున్నట్లు యూఏఈ ప్రకటించింది. యూఏఈ దేశ సార్వభౌమత్వాన్ని భగ్నపరుస్తూ ఇరాన్ జరిపిన దాడులకు ప్రతి చర్యగా తాము ఈ చర్యలు తీసుకున్నామని, పౌర నివాస ప్రాంతాలు, విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు తదితరాలపై దాడులు జరపకూడదని ఉన్న ఒప్పందాలను ఉల్లంఘిస్తూ ఇరాన్ జరిపిన దాడులు హేయమైన వని యూఏఈ పేర్కొంది.

**NSD**

-----------------------

**AIR INDIA- TRAVEL ADVISORY**

పశ్చిమాసియాలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ప్రయాణికులకు ఎయిర్ ఇండియా ప్రయాణ సూచకాలను ప్రకటించింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సౌదీ అరేబియా, ఇజ్రాయెల్, ఖతార్ నుంచి ఈరోజు ప్రయాణిస్తున్న అన్ని విమానయాన సర్వీసులను రద్దు చేసింది. యూరోప్‌లోని జ్యూరిచ్, కోపెన్‌హాగన్ వంటి నగరాలకు వెళ్లే పలు విమానాలను కూడా రద్దు చేసినట్లు పేర్కొంది. అమృత్ సర్ నుంచి బర్మింగ్ హమ్, ఢిల్లీ నుంచి జూరిక్, కోపెన్హాగన్, అలాగే బర్మింగ్ హామ్ నుంచి ఢిల్లీకి వస్తున్న విమాన సర్వీసులను రద్దు చేసింది. ఉత్తర అమెరికా, యూరోప్‌లకు వెళ్లే ఇతర విమానాలు ప్రత్యామ్నాయ మార్గాల్లో నడుస్తాయని, దీనివల్ల ప్రయాణ సమయం పెరుగుతుందని సంస్థ వెల్లడించింది. ఎయిర్

ఇండియా పరిస్థితులను జాగ్రత్తగా నిరంతరం పర్యవేక్షిస్తూ తగిన భద్రత, రక్షణాత్మక చర్యలు తీసుకుంటుందని ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందిస్తుందని కూడా తెలిపింది.

**NSD**

----------------------

**CENTRE - STATES LETTER**

ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికా దేశాల మధ్య ఎర్పడిన యుద్ధ వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో అన్ని రాష్ట్రాలు అప్రమత్తంగా వ్యవహరించాలని, శాంతి భద్రతలను నిరంతరం పర్యవేక్షించాలని కేంద్ర హోం శాఖ రాష్ట్రాలకు సూచించింది. ఇరాన్ కు మద్దతుగా ప్రవర్తించే సున్నితమైన ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాలకు ఆదేశాలను పంపింది. నిఘా వర్గాలను బలోపేతం చేసి పటిష్టమైన చర్యలను తీసుకోవాలని కూడా పేర్కొంది.

**NSD**

----------------------

**IMD - WEATHER**

భారత వాయువ్య ప్రాంతాలలో రానున్న ఐదు రోజుల పాటు గరిష్ఠ ఉష్ణోగ్రత 3 నుంచి 4 డిగ్రీల సెల్సియస్ మేరకు పెరగవచ్చని భారత వాతావరణ శాఖ తెలిపింది. అలాగే దేశ మధ్య ప్రాంతాలలో 2 నుంచి 4 డిగ్రీల సెల్సియస్ పెరుగుతుందని ఆ శాఖ పేర్కొంది. గుజరాత్, కొంకణ్, గోవా ప్రాంతాలలో ఈ నెల 4 నుంచి 6 వరకు తేమతో కూడిన ఉక్కపోత పరిస్థితి నెలకొంటుందని, హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్ లలో రేపటి వరకు వేడితో కూడిన గాలులు వీచే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలియజేసింది.

**NSD**

----------------------

**1100 STOCKS**

అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ ల మధ్య జరుగుతున్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా భారత ఈక్విటీ మార్కెట్లు మందగమనంతో మొదలయ్యాయి. సుమారు 1.2 శాతం పైగా తక్కువతో

లావాదేవీలు ప్రారంభమయ్యాయి. కడపటి సమాచారం అందేసరికి సెన్సెక్స్ ఒక వెయ్యి 138 పాయింట్లు, నిఫ్టీ 341 పాయింట్లు కోల్పోయాయి. ప్రధాన రంగాలైన ఇంధనం, గ్యాస్, రియాలిటీ, ఆటో మొబైల్స్, నిత్యావసర వస్తువులు కుదుపులకు లోనయ్యాయి. ఆసియా మార్కెట్లలో విమాన రంగానికి చెందిన షేర్లు నష్టాలకు గురయ్యాయి. క్రూడాయిల్ ధరలు 7 శాతం పైగా పెరిగాయి. అలాగే బంగారం వెండి ధరలలో కూడా పెరుగుదల కనిపిస్తోంది.

**NSD**

**----------------------**

**WOMEN'S HOCKEY - HYDERABAD**

ఈ నెల 8 నుంచి 14 వరకు జరగనున్న మహిళల ఎఫ్ఐహెచ్ 2026 ప్రపంచ కప్ క్వార్టర్స్ మ్యాచ్ ల్లో పాల్గొనేందుకు భారత మహిళల హాకీ జట్టు నిన్న హైదరాబాద్ చేరుకుంది. బెంగళూర్ లో సుమారు నెల పాటు జరిగిన శిక్షణ తర్వాత జట్టు హైదరాబాద్ చేరుకుంది. పూల్ బీలో స్కాట్లాండ్, ఉరాగ్వే, వేల్స్ దేశాలతో భారత జట్టు తలపడుతుంది. ఉరాగ్వేతో మార్చి 8న, స్కాట్లాండ్ తో మార్చి 9న,వేల్స్ తో మార్చి 11న జరిగే మ్యాచ్ ల్లో ఆడుతుంది. అలాగే నిన్న స్కాట్లాండ్ మహిళల హాకీ జట్టు కూడా హైదరాబాద్ కు చేరుకుంది.

**NSD**

**----------------------**

**SHUKLA DP-I**
**02.03.2026**

**PM - CCS MEETING**

Prime Minister Narendra Modi chaired a meeting of the Cabinet Committee on Security (CCS) to review the evolving situation in West Asia yesterday evening.

The Committee was briefed on the air strikes in Iran on 28th of last month and the subsequent escalation, including attacks in several Gulf countries. It expressed serious concern over the safety and security of the large Indian expatriate community in the region. The CCS also reviewed

the difficulties faced by Indian travellers transiting the region and students appearing for scheduled examinations, as well as the broader implications for regional security and economic and commercial activities.

The CCS directed all concerned departments to take necessary and feasible measures to assist Indian nationals affected by the developments.

**ARZOO/0832**

**SHUKLA DP-II**

**02.03.2026**

**AFGHAN - PAK ATTACK**

Afghanistan's Defence Ministry today announced that its Air Force has conducted what it described as precise and coordinated aerial operations against multiple Pakistani military installations. In a statement on social media, it said, the strikes were aimed at major Pakistani military facilities, including Nur Khan Airbase in Rawalpindi, 12th Division headquarters in Quetta, and Khwazai Camp in Mohmand Agency of Khyber Pakhtunkhwa.

Afghanistan further claimed that several other strategic command centres across Pakistan were also targeted during the operation. It said, based on preliminary assessments, the strikes successfully caused significant damage to the intended targets. These operations were carried out in response to the recent aerial incursions by the Pakistani military, which struck Kabul and Bagram, the statement said. The ministry stressed that any further breach of Afghan airspace or "acts of aggression" by Pakistan will invite a swift, decisive, and proportionate response.

The developments come less than a week after Islamabad declared what it termed "open war" on the Afghanistan following renewed cross-border clashes between Afghan and Pakistani forces. Pakistan carried out airstrikes in Kabul and Kandahar on Friday, hours after Afghan forces reportedly attacked Pakistani border troops in retaliation for earlier strikes conducted this week. **IANS/0926**

**NEELAM DP-I**

**02.03.2026**

**NEELAM DP-I**

**02.03.2026**

**JAISHANKAR - CANADA PM**

External Affairs Minister Dr S Jaishankar today called on Prime Minister of Canada Mark Carney in New Delhi this morning. In a social media post, Dr Jaishankar appreciated his commitment towards charting a forward looking partnership.

Prime Minister of Canada is on a four day visit to India from 27th of last month. This is Prime Minister Carney's first official visit to India. Prime Minister Narendra Modi and his Canadian counterpart, Mark Carney will hold delegation-level talks at Hyderabad House in New Delhi this afternoon. Both leaders will review the progress achieved till date across diverse areas of the India-Canada Strategic Partnership. They will also take stock of ongoing cooperation in key pillars including trade and investment, energy, critical minerals, agriculture, education, research, and innovation, and people-to-people ties. The two leaders will exchange views on regional and global developments. Prime Minister Modi and Prime Minister Carney will also attend the India-Canada CEOs Forum.

**<><>DIPENDRA/0956**

**NEELAM DP-I 02-03-2026**

**AIR INDIA- TRAVEL ADVISORY**

Air India has issued a travel advisory in view of the current situation in West Asia. The airline has extended the suspension of all flights to and from the United Arab Emirates (UAE), Saudi Arabia, Israel, and Qatar today till the end of the day. Additionally, select flights to Europe scheduled today have also been cancelled. These flights include journeys from Amritsar to Birmingham, Delhi to Zurich, Delhi to Copenhagen and from Birmingham to Delhi. The advisory also mentioned that all other flights to North America and Europe will operate as per schedule using alternative routings over available airspaces in West Asia, which is expected to add to the flying times. The airline said it is continuously monitoring the situation and has carefully assessed the evolving circumstances across multiple parameters, including safety, security, airspace availability, and operational feasibility, before deciding on these operations for today. It will share updates, based on further assessments, at an appropriate time.

**<><>ARZOO/0953HRS**

**SHUKLA MP-II 02.03.2026**

**UAE EMBASSY CLOSURE**

The UAE has announced the closure of its embassy in Tehran and the withdrawal of its ambassador and all members of its diplomatic mission from Iran. The move follows Iranian missile attacks on UAE territory. United Arab Emirates has strongly condemned Iranian missile attacks targeting both the UAE and Oman, calling them a dangerous escalation. In a statement, UAE's Ministry of Foreign Affairs said Iranian attacks represented a clear violation of state sovereignty and posed a direct threat to regional security and stability. The Ministry said these attacks constitute acts of aggression against civilian sites, including residential areas, airports, ports, and service facilities. It said, these attacks endangered innocent civilians in a dangerous and irresponsible escalation that represents a flagrant violation of national sovereignty and a clear breach of international law and the UN Charter. **VISHAL/ANI/0756**

**SHUKLA MP-I 02.03.2026**

**IMD - WEATHER**

India Meteorological Department (IMD) has predicted a gradual rise in maximum temperature by three to five degrees Celsius over the plains of Northwest India during next five days. IMD also forecast a gradual rise in maximum temperature by two to four degrees Celsius over the Central parts of the country during the next two days. It further said that hot and humid conditions over Gujarat, Konkan, and Goa between 4th and 6th of this month. Meanwhile the weather agency noted that strong surface winds will blow over Haryana, Punjab and Uttar Pradesh till tomorrow. **ARZOO/0744**

**NEELAM DP-I**
**02.03.2026**

**MODI - CARNEY TALKS (EARLY)**

The delegation-level talks between Prime Minister Narendra Modi and his Canadian counterpart Mark Carney is underway at Hyderabad House in New Delhi. During the talks, both leaders will review the progress achieved till date across diverse areas of the India-Canada Strategic Partnership. They will also take stock of ongoing cooperation in key pillars including trade and investment, energy, critical minerals, agriculture, education,

research, and innovation, and people-to-people ties. The two leaders will exchange views on regional and global developments.

Prime Minister of Canada is on a four day visit to India from 27th of last month. Prime Minister Carney, who assumed office in March last year, is on his first full-fledged bilateral visit to India.

Earlier in the moring, External Affairs Minister Dr S Jaishankar called on Prime Minister of Canada Mark Carney in New Delhi. In a social media post, Dr Jaishankar appreciated his commitment towards charting a forward looking partnership.

Later Prime Minister Modi and Prime Minister Carney will also attend the India-Canada CEOs Forum.

**<><>DIPENDRA/ANUPAM/1051**

**NEELAM DP-I 02.03.2026**

**STOCKS-1100**

Indian equity market today witnessed major downfall at the opening of market due to conflict in West Asia. Later, the market recovered sharply, however, Sensex and Nifty are still down over 1.2 percent. Sensex fell over one thousand 138 points to 80 thousand 142 and Nifty declined 341 points to 24 thousand 837, when the report last came.

All major indices are trading in red including auto, realty, oil and gas, consumer durables among other. Nifty oil and gas leading the losses down by 2.07 percent. Indian equity market remained under pressure in the early trade today, with volatility spiking and crude sensitive stocks fell sharply as tension rises in the Gulf of Hormuz due to ongoing war between Iran, and Israel and America. Aviation stocks will also remain under pressure following the suspension of flights across key UAE routes, highlighting the immediate operational fallout from the regional instability. Interglobe Aviation share tumbled over 3.66 percent.

Crude oil prices jumped more than 7 per cent, as market participants fear US-Iran war will have broader regional ramifications that will lead to a major supply disruption.

**<><><>Bhupendra/Net/1049**

**NEELAM DP-I 02.03.2026**

**CENTRE - STATES LETTER**

The Centre has issued a cautionary letter to States against possible violence in India in the wake of Israel-US strikes against Iran. Sources said that the Union Ministry of Home Affairs has written a letter to all States and Union Territories asking them to identify pro-Iran radical preachers giving inflammatory sermons. The letter underscores the need for intensified intelligence sharing and preventive action to avert any law and order breakdown.

**<><>DIPENDRA/1113**

**SHUKLA MP-I 02.03.2026**

**PREZ - DELHI LAKHPATI BITIYA**

President Droupadi Murmu will launch the Delhi Lakhpati Bitiya Yojana today at the Indira Gandhi Indoor Stadium in the national capital. The existing Ladli Scheme has been expanded and restructured into the Delhi Lakhpati Bitiya Yojana. A report:

**[V/C - VISHNU IN ENG / NITIKA IN HINDI]**

***Under the previous structure, 11 thousand rupees was deposited in the name of each eligible girl child in case of an institutional birth and ten thousand rupees in case of a home birth. Additionally, five thousand rupees was deposited at key educational milestones admission to Classes one, six and nine, passing Class 10th, and admission to Class 12th. The Chief Minister clarified that under the new scheme, both the financial assistance and the overall vision have been significantly enhanced. The scheme will benefit families with an annual income not exceeding 1 lakh 20 thousand rupees and who have been residing in Delhi for the past three years. The girl child must have been born in Delhi. The Chief Minister stated that the scheme is inspired by the broader vision of Prime Minister Narendra Modi,***

***which seeks to place daughters at the centre of nation-building through education, dignity and self-reliance. WITH DIPENDRA KUMAR, VISHNU PS FOR AKASHVANI NEWS, DELHI.***

**CB/DIPENDRA/0550**

**SHUKLA MP-II**
**02.03.2026**
**WOMEN'S HOCKEY - HYDERABAD**

The Indian Women’s Hockey Team arrived in Hyderabad yesterday ahead of the FIH World Cup 2026 Qualifiers set to be held from 8th to 14th of this month. The hosts arrived in Hyderabad following a month-long training camp in Bengaluru. India  are slotted in Pool B alongside and Scotland, Uruguay and Wales. India will open their campaign against Uruguay on 8th of March, followed by matches against Scotland on 9th of March and Wales on 11th of March. Speaking on the team’s preparation, Captain Salima Tete said that playing at home is always special and the team has prepared well over the last few weeks, and is also feeling confident.

Earlier in the day, the Scotland Women's Hockey Team also touched down in the city, marking the beginning of their campaign at the eight-nation tournament. With three World Cup qualification spots available, both teams will be aiming to settle quickly and build momentum heading into the competition.

**VISHAL/CB/CHIRAG/NET/0430**